# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 18-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:85 పేజీలు:6 వెల: రూ.1/-


## మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చెలరేగిన హింస..

## రాళ్లు రువ్వుకున్న రెండు వర్గాలు

భోపాల్, నవంబర్ 17:మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో హింస చెలరేగింది. పోలింగ్ సందర్భంగా రెండు వర్గాల ప్రజలు రాళ్లు రువ్వుకున్నారు. ఈ సంఘటనలో ఒకరు గాయపడ్డారు. భద్రతా బలగాలు వెంటనే అక్కడకు చేరుకున్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టాయి. మోరెనా జిల్లాలోని మిర్జన్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం డిమాని అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లు 147, 148 వద్ద హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఈ రాళ్ల దాడిలో ఒకరికి గాయాలయ్యాయి.

కాగా, భద్రతా సిబ్బంది వెంటనే ఆ పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు. లాఠీఛార్జ్ చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉందని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో 2533 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మధ్యాహ్నం 1 గంట వరకు సుమారు 45 శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల అధికారులు తెలిపారు.

# తెలంగాణ ప్రజలు మనతోనే ఉన్నారు.. 30న తమాషా చూపెడుతారు : సీఎం కేసీఆర్



కరీంనగర్, నవంబర్ 17:ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే సగం తెలంగాణ తిరిగాను.. డెఫినెట్‌గా బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది.. మనం ప్రజలతో ఉన్నాం.. ప్రజలు మనతో ఉన్నారు.. 30న తమాషా చూపెడుతారు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రసంగించారు.

రాబోయే రోజుల్లో ఇంకా మంచి జరుగుతది. ఎవడు ఏది అన్నా.. ఎవడు ఏడ్సినా.. డెఫినెట్‌గా బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. ఇప్పటికే సగం తెలంగాణ తిరిగాను. అద్భుతంగా ఉంది. మనకు ఏం డౌట్ అవసరం లేదు. ప్రతిపక్షాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. మనం ప్రజలతో ఉన్నాం.. ప్రజలు మనతో ఉన్నారు.. 30న తమాషా చూపెడుతారు.. దానికి పైసా మందం కూడా రందీ పడాల్సిన అవసరం లేదు. రాష్ట్రం ఆర్థికంగా ముందుకు పోతుంది అని కేసీఆర్ పేర్కొన్నారు.

### కరీంనగర్ ప్రజలు విజ్ఞులు.. ఆలోచించి ఓటేయాలి..

కరీంనగర్‌లో చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారు. 75 ఏండ్ల తర్వాత కూడా ప్రజాస్వామ్యంలో పరిణితి రాలేదు. ప్రజాస్వామ్యంలో పరిణితి వచ్చిన దేశాలు ముందుకు పోతున్నాయి. మన దగ్గర ఎన్నికలు అనగానే హడావుడి, హంగామా, అభాండాలు, గాడిద, గుర్రం ఒక్కటై పని చేస్తాయి. గందరగోళం చేస్తారు. ఫాల్తు వాగ్దానాలు, అవి నెరవేర్చకపోవడం, గెలవడానికి అనేక దుర్మార్గమైన పనులు, ఇవన్నీ జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య పరిణితి వచ్చిన చోట ఇవి జరగవు. అమెరికాలో మనం పెట్టినట్టు సభలు కూడా పెట్టరు. టీవీల ద్వారా మెసేజ్ ఇస్తారు. ప్రభుత్వ పాలసీల మీదనే ఓటింగ్ వేస్తరు. అలాంటి పరిణితి రాకపోతే దేశం ముందుకు పోదు. కరీంనగర్ ప్రజలు విజ్ఞులు కాబట్టి ఆలోచించి ఓటేస్తారని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

### ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం ఓటు

ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం ఓటు. అది జాగ్రత్తగా వినియోగించాలి. ఈ రాష్ట్ర ప్రగతిని నిర్దేశిస్తుంది ఓటు. అంత శక్తివంతమైంది. ఎటు పడితే అటు వేయకూడదు. ప్రజలు గెలవాలి. అభ్యర్థుల గురించి కూడా ఆలోచించాలి. అంతకంటే ముఖ్యం అభ్యర్థుల వెనుకాల ఉన్న పార్టీల గురించి ఆలోచించాలి. ఆ పార్టీ ప్రజల గురించి ఏం ఆలోచిస్తది, నడవడిక, ఆలోచనా విధానం ఏంది..? రైతుల పేదల గురించి ఆ పార్టీల దృక్పథం ఏంటి..? ఏ పార్టీకి అధికారం ఇస్తే ఈ రాష్ట్రాన్ని ఎటు వైపు తీసుకెళ్తదని అని ఆలోచించాలి. ఆలోచించి మీరు నిర్ణయం తీసుకుంటే మంచి నిర్ణయాలు వస్తాయి అని కేసీఆర్ తెలిపారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన బీఆర్ఎస్‌ను గెలిపించాలి : బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, నవంబర్ 17 గులాబీ జెండా పార్టీ పెట్టి తెలంగాణ ) తెస్తామని చెప్పినం. తెచ్చి చూపించినం. ఇరవై నాలుగు గంటలు కరెంట్ ఇస్తమని చెప్పినం. ఇచ్చి చూపించినం అని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోటి ఎకరాలకు కృష్ణా, గోదావరి జలాలు అందించి మాట నిలబెట్టుకున్నాం.

ఎండా కాలంలో కూడా గ్రామాల్లో చెరువులు మత్తలు దుంకుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజల పట్ల ప్రేమ ఉండదన్నారు. వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీల చేతిలోకి తెలంగాణ పోతే కుక్కలు చింపిన ఇస్తారకు అవుతుంది. తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలన్నారు.

## కార్మికుల కలలను నెరవేర్చేది కాంగ్రెసే

### - రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్

రామగుండం నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కార్మిక,కర్షక బడుగు బలహీన వర్గాల కలలు నెరవేర్చేది కాంగ్రెసే నని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి అన్నారు."సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో" భాగంగా శుక్రవారం ఉదయం సంఘటిత, అసంఘటిత కార్మిక సంఘం కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరి జనరల్ జనక్ ప్రసాద్ తో కలిసి జీడికే 2ంఇంక్లైన్ కార్మికులను కలిసి ఓటు అభ్యర్థించారు అనంతరం రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... గడిచిన తొమ్మిదేండ్లలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని,తెరాస అనుబంధ కార్మిక సంఘం టిబిజీకేఎస్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల ఆదాయ పన్ను మినహాయింపు చేస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, దానితో పాటుగా కార్మికుల శ్రేయస్సు కోసమే పని చేస్తామని అన్నారు.వారితో పాటుగా ఐఎన్టీయూసీ నాయకులు, ఏఐటియుసి, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్మికులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు ఉన్నారు..

## డీప్‌ఫేక్ వీడియోలు ఆందోళనకరం..

## వ్యవస్థకు పెను ముప్పు : ప్రధాని మోదీ



హైదరాబాద్, నవంబర్ 17: డీప్‌ఫేక్ వీడియోస్ ఈ పదం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. అందుకు కారణం పలువురు సినీ తారల మార్ఫింగ్ వీడియోలు వైరల్ కావడమే. ప్రముఖ సినీ తారలు రష్మిక మందన్నా కత్రినా కైఫ్, కాజోల్ వంటి వారికి సంబంధించిన కొన్ని మార్ఫింగ్ వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఈ మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సినీఇండస్ట్రీని తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో డీప్‌ఫేక్ వీడియోల అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా స్పందించారు. ఈ మేరకు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని సృష్టించడానికి కృత్రిమ మేధ ను ఉపయోగించడం సమస్యాత్మకమని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు.

'డీప్‌ఫేక్ వీడియోలు మన వ్యవస్థకు పెను ముప్పుగా మారుతున్నాయి. ఇవి సమాజంలో గందరగోళానికి కారణమవుతున్నాయి. ఇటీవలే నేను గార్బా పాట పాడినట్లుగా ఓ వీడియో వైరల్ అయ్యింది. అది నా దృష్టికి కూడా వచ్చింది. అదే కాదు అలాంటి వీడియోలు అనేకం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలపై ప్రజలకు మీడియా వాళ్లు అవగాహన కల్పించాలి. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయినప్పుడు వాటిని ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని ఛాట్‌జీపీటీ బృందాన్ని కోరుతున్నా' అని అన్నారు.

### రష్మిక, కత్రినా, కాజోల్.. డీప్‌ఫేక్ బాధితులే

రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో (టవవజూటజీనివ లతిటవనీ) వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్(జిజీతీజీ ఖజీబివశ్రీ) అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు, సినీ ప్రముఖులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆ తర్వాత బాలీవుడ్ నటులు కత్రినాకైఫ్, కాజోల్ కూడా డీప్‌ఫేక్ బారిన పడ్డారు. మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలపై కేంద్ర ఐటీ శాఖ తీవ్రంగా స్పందించింది.

### మార్ఫింగ్ చేస్తే మూడేండ్ల జైలు శిక్ష..

ఈ మేరకు సోషల్ మీడియా కంపెనీలకు ఒక అడ్వయిజరీని కూడా జారీ చేసింది. కృత్రిమ మేధ (ఏఐ)తో కంటెంట్‌ను తయారుచేస్తూ తప్పుదోవ పట్టిస్తున్న వాటిపై 24 గంటల్లోగా చర్యలు చేపట్టాలని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్..తదితర సోషల్ మీడియా సంస్థలకు సూచించింది. ఐటీ చట్టం-2000 సెక్షన్ 66-డీ కింద చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశముందని తెలిపింది. కంప్యూటర్ సాంకేతికతను ఉపయోగించి వ్యక్తుల్ని మోసగిస్తే ఈ సెక్షన్ కింద రూ.లక్ష వరకు జరిమానా, మూడేండ్ల జైలు శిక్ష విధించే అవకాశముందని అడ్వైయిజరీలో కేంద్రం గుర్తు చేసింది. ఐటీ నిబంధనావళిలో రూల్ 3(2) (బీ)ను ఉపయోగించి తప్పుడు వీడియోలను, కంటెంట్‌ను తొలగించవచ్చునని తెలిపింది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా మార్ఫింగ్ వీడియోలు, ఫొటోలపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నది.

### నేటి కందం- నేటికి అందం

తం॥ వేగముగా వేమన్నం దుకు
సాగెడి లౌకుల కేడు గుల స్వాస్థ్యము నిడగన్
బాగుగ ఇరుపగ వతి - పల
రోగములను బాపు 'నేచురోపతి' దినమున్॥



-రాధశ్రీ

(నవంబర్ 18 నేచురోపతి (ప్రకృతి వైద్య) దినం..)

సెల్:9494481210

## వెయ్యి కోట్లు ఖర్చుపెట్టైనా సరే కొండగట్టు అంజన్న ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతా: సీఎం కేసీఆర్

చొప్పదండి, నవంబర్ 17: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ జోరు కొనసాగుతున్నది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే 50కి పైగా సభల్లో పాల్గొన్న సీఎం.. ఇవాళ కరీంనగర్, చొప్పదండిలో జరిగిన ప్రజాఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు. చొప్పదండిలోని కొండగట్టు అంజన్న ఆలయాన్ని రూ.1000 కోట్లు ఖర్చు చేసైనా సరే అద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో చొప్పదండి నియోజకవర్గంలో సాగునీటికి ఎన్ని తిప్పలు ఉండెనో గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆ బాధలు తీరినయని చెప్పారు.

'బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ. తెలంగాణ సాధన కోసం, తెలంగాణ ప్రజలకు న్యాయం చేయండం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పుట్టిన పార్టీ. కాంగ్రెస్ హయాంలో సాగు నీటికి కటకట ఉండె. రైతులు బోర్లు వేసి నీళ్లు పడక ఆత్మహత్యలు చేసుకునేటోళ్లు. ఇదే నియోజకవర్గంలో రామచంద్రాపూర్ సర్పంచ్ తిరుపతి బోర్లు వేసివేసి నీళు పడక చివరికి ఆ బోర్ల కాడనే ప్రాణం ఇడిసిండు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బ్రహ్మాండంగా పంటలు పండుతున్నయ్' అని సీఎం తెలిపారు.

'మీరు గతం గురించి ఒకసారి ఆలోచన చేయాలె. అప్పుడు గూడా వరద కాలువ ఉండె, ఇట్లనే కాకతీయ కాలువ ఉండె. అయినా చొప్పదండిలో సాగునీళ్లకు కరువుండె. వరద కాలువతోని ఎన్ని బాధలు ఉండె..? మనం మోటర్ పెట్టుకుని నీళ్లు పారిచ్చుకుందాం అంటే దాన్ని కోసి అదే కాలువల ఎత్తేద్దురు. ఇయ్యాల మీ జోలికి ఎవడన్నా వత్తుండా..? ఇప్పుడు ఎన్ని తూములు పెట్టుకున్నం.. ? వరద కాలువను ఎంత బ్రహ్మాండంగా నదిలాగ చేసుకుని చొప్పదండిలో 1.25 లక్షల ఎకరాలకుపైగా పంటలు పండించుకుంటున్నం..? అంతేగాక మిషన్ కాకతీయ కింద కూడా అనేక చెరువులను, కుంటలను బాగు చేసుకుని పంటలు సాగుచేసుకుంటున్నం.' అని చెప్పారు.'ఈ నియోజకవర్గం కొండగట్టు అంజన్న కొలువైన నియోజకవర్గం. ఈ మధ్యనే మీ ఎమ్మెల్యే రవిశంకర్, వినోద్‌కుమార్ ఇంకా చాలా మంది కొండగట్టు అంజన్న ఆలయాన్ని ఒక అద్భుతంగా, దివ్యదామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ మధ్యే నేను ఆ ఆలయాన్ని సందర్శించాను. వెయ్యి కోట్ల రూపాయల ఖర్చయినా సరే కొండగట్టు అంజన్న ఆలయాన్ని బ్రహ్మాండమైన ఆలయంగా తీర్చిదిద్దే బాధ్యత నాది. ఆ కొండగట్టు అంజన్న దీవెన మనందరి మీద ఉండాలని నేను ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని సీఎం అన్నారు.

## ఆ పార్టీ తేలు వంటిది ప్రజలు నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్సీ కవిత



నందిపేట్ , నవంబర్ 17: కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్‌ను నమ్ముదామా లేదా కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా అన్నది ఆలోచించాలని కోరారు. ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవని విమర్శించారు. నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డితో కలిసి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగిస్తూ..బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల గురించి ఆలోచించవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తేలు వంటిదని ధ్వజమెత్తారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అంటున్నదని, 10 సార్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసిందని నిలదీశారు.

కర్ణాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదని, పెన్షన్లు, కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కటాఫ్ డేట్ తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్లు అందిస్తామని ప్రకటించారు. ఆర్థిక భారం తగ్గించాలన్న ఉద్దేశంతో రూ.1200 గా ఉన్న గ్యాస్ సిలిండర్ ను రూ. 400 కే సబ్సిడీ కింద ఇస్తామని అన్నారు. జీవన్ రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా-ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య



యదాద్రి భువనగిరి నవంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అన్ని రంగాల వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్లఐలయ్య ప్రచారం జోరుగా వినిపిస్తుంది. మండలంలోని ఫకీరు గూడెం,మేడిపల్లి, మైలారం, మైలరం తాండ,నాగినేనిపల్లి, తిరుమలగిరిసిరెడ్డిపల్లి, హాజీపూర్, ధర్మారెడ్డిగూడ, మల్యాల, బొమ్మల రామారం,పెద్ద పర్వతాపురం,పాత రంగాపురం, కొత్త రంగాపురం, రామలింగంపల్లి, తూముకుంట ,బండకింది పల్లి, బండకాడి పల్లి, జలాల్ పురం,యావపురం,గ్రామంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమనికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ..ఈ ప్రచారంలో మండలంలోని ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంఖ్యలో సంఖ్యలో హాజరయ్యారు..

కాంగ్రెస్ పార్టీ లోకి చేరికల జోష్

అండెం సంజీవరెడ్డి,బీర్ల ఐలయ్య, సమక్షంలో తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ మంగ్య నాయక్ తో పాటు వార్డు సభ్యులు, బొమ్మలరామారం మండలం మైలారం తాండ సర్పంచ్ సరియా తో పాటు వార్డు సభ్యులు.. బొమ్మల రామారం మండల మాజీ ఎంపీపీ కౌసల్య.గుండాల మండలం బ్రాహ్మణ పల్లి,వంగాల,రాజపేట మండలం చల్లురు,తో పాటు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,బిఆరెస్ బిజెపి,పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య గారిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సునీత పాలన పైమండిపడ్డారు,బొమ్మలరామారం మండలం హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉన్న ఏలంటి అభివృద్ధి చేయలేదన్నారు.మండలంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలు గా ఉన్నాయని,ఈ రోడ్ల వెయ్యలేని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,అలేరు నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తావని ప్రశ్నించారు.ఎమ్మెల్యే గెలవగానే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.లింకురోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు ఈ సారి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం.. దుకాణం బంద్ : మంత్రి మల్లారెడ్డి



హైదరాబాద్, నవంబర్ 17:ఎన్నికల అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం.. దుకాణం బంద్ తప్పదని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని చౌదరిగూడ పంచాయతీకి చెందిన పలువురు యాదవ సంఘం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కారు జోరు కొనసాగుతుందని, అభివృద్ధి తెలియని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తే కాంగ్రెస్‌కు పతనం తప్పదన్నారు. ప్రభుత్వ ఆర్థిక, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటర్లను చైతన్యపర్చాలని పార్టీలో చేరిన నాయకులకు సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారు..

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షుడు ముద్దం భాస్కర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ముంత రంగయ్య, యాదగిరి, కృష్ణ, జంగయ్య, నరసింహ, అయిలయ్య, కొత్త బాబు, బంగారి, రాజు, కృష్ణ, విద్యాసాగర్, రమేశ్, మల్లేష్, శ్రీశైలం, వెంకటేశం, మహేష్, అంజనేయులు తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, మాజీ సర్పంచ్ బైరు రమాదేవి, ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో చెల్లని రూపాయి.. మహేశ్వరంలో చెల్లుతుందా : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, నవంబర్ 17:ఎన్నికల సమయంలోనే కనిపించే ప్రతిపక్షాలకు మరోసారి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మేడ్చల్‌లో చెల్లని రూపాయి మహేశ్వరంలో చెల్లుతుందా అంటూ ప్రత్యర్థులను విమర్శించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మాదాపూరు, కొలనుగూడ. గుమ్మడవెల్లి, ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచె, అన్నోజిగూడ, కటికపల్లి, గూడూరు గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. ప్రజల సమస్యలు పట్టించుకోని , కరోనాలో కనిపించని నేతలు నేడు మీ ముందుకు వస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.డబ్బుల సంచులు నెత్తిన పెట్టుకొని మేడ్చల్ నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి మహేశ్వరంలో ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. గతంలోనూ రెండు సార్లు పోటీ చేసి చిత్తుగా ఓడిన కేఎల్ఆర్‌ను మూడో సారి కూడా చిత్తుగా ఓడిస్తానని ధీమాను వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు రియల్ ఎస్టేట్ వ్యాపారులని, తాను రియల్ లీడరునని పేర్కొన్నారు. రియల్ వ్యాపారులు కావాలా, రియల్ లీడరు కావాలా ఆలోచించాలని కోరారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

దేశంలో అత్యధిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల క్రిష్ణరెడ్డి, చిలకమర్రి నర్సింహ, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముకోవడం ఖాయం : ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



సంగారెడ్డి , నవంబర్ 17 : రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకి లేదని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణను అమ్ముకోవడం ఖాయమని అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలోని శివాజీ యూత్, రజక సంఘం నుంచి 63 మంది బీజేపీ, కాంగ్రెస్‌ను వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే రాయికోడ్ మండలం నల్లబల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రాభివృద్ధి జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని, ఆ గ్యారింటీలు కాదు.. 60 గ్యారెంటీలు ఇచ్చినా ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని గమనించే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రామాగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెంటయ్య, నాయకులు రాజు, వెంకట్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌ది 42 పేజీల మ్యానిఫెస్టో కాదు.. 420 మ్యానిఫెస్టో : మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, నవంబర్ 17: కాంగ్రెస్ పార్టీది 42 పేజీల మ్యానిఫెస్టో కాదు 420 మ్యానిఫెస్టో..అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తూ ఆ పార్టీ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపుర్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎలాగూ గెలిచేది లేదని ఆచరణ సాధ్యం కాని హామీల తో..పేజీలకు పేజీలు రాశారు. కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత లేదని విమర్శించారు.కర్ణాటకలో కరెంట్ కష్టాలు చూస్తున్నాం. అనేక కష్టాలు అనుభవిస్తున్నారు.420 మ్యానిఫెస్టోను కాంగ్రెస్ ప్రజల ముందుకు తెచ్చింది. జనం ఎక్కడ కొడతారో అని 24 గంటల కరెంట్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారని ఎద్దేవా చేశారు. ఈ ఆచరణ సాధ్యం కాని హామీలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ అమలు చేస్తున్నదా అని ప్రశ్నించారు. రైతు బంధు, కల్యాణ లక్ష్మి, గొర్రెల పంపిణీ ఇలా అందులో సగం మేము అమలు చేస్తున్నవే. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టిందని ఆరోపించారు.అప్పులు సంతకం పెట్టి తెచ్చింది నువ్వే కదా ఈటల రాజేందర్. రెండేళ్లు అరోగ్య మంత్రిగా చేశావ్. అప్పుడు కేసీఆర్ మంచోడు అన్నవ్. గొప్పోడు అన్నవ్. పార్టీ మారంగనే మాట మార్చావ్. గజ్వేల్ అభివృద్ధి చెందినట్టు.. హుజురాబాద్ చేసావా.. ఓట్ల కోసం ఝూటా మాటలు మాట్లాడుతున్నావ్. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మోసం చేసింది నువ్వు, సున్నం పెట్టింది నువ్వని ఆగ్రహం వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

# తల్లిదండ్రులు లేని ఒక ఆడ బిడ్డ పెళ్లికి వెస్సో ఆర్థిక సహాయం

రంగారెడ్డి నవంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తల్లిదండ్రులు లేని ఒక ఆడ బిడ్డ పెళ్లికి తగిన ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచింది. హైదరాబాద్ బడంగ్‌పేట్ చింతలకుంట నివాసి పగుడోజు భాగ్యలక్ష్మి(22) తల్లిదండ్రులు సుగుణమ్మ మరియు వెంకటాచార్యులు అనారోగ్య కారణాలతో ఆమె చిన్నతనం లోనే శివే?క్యం చెందారు. ఈమెకు మతిస్థిమితం లేని అన్న మరియు చెల్లి ఉన్నారు. వీరందరూ వృద్ధాప్యం లో ఉన్న వారి అమ్మమ్మ దగ్గరే పెరుగుతున్నారు. కుటుంబ పోషణకు భాగ్యలక్ష్మి స్థానిక గాజుల షాపులో పని చేస్తున్నది.ఈ నెల 9వ తారీఖున భాగ్యలక్ష్మి వివాహం జరిగింది. ఎటువంటి ఆధారం లేని ది. భాగ్యలక్ష్మి పెళ్లి ఖర్చులకు ?50,000/- ల ఆర్థిక సహాయం చేయమని స్థానిక నాయకుల ద్వారా వెస్సో ను కోరింది. వెస్సో గౌరవ దాతల సహకారంతో స్థానిక నాయకులు కోటేశ్వరా చారి ద్వారా వధువుకు ?47,100/-లు అందజేసింది. ఈ సందర్భంగా 'వెస్సో' అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ఒక ఆడ బిడ్డ పెళ్లికి తగిన ఆర్థిక సహాయం చేసి, ఆశీర్వదించిన గౌరవ దాతలందరకూ పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి నాకు కొడుకు లాంటి వాడు.. గెలిపిస్తే హుజూరాబాద్‌కు అండగా ఉంట: సీఎం కేసీఆర్



హుజూరాబాద్, నవంబర్ 17: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు. మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రానికి మరింత మంచి జరుగుతుందని చెప్పారు. హుజూరాబాద్ సభలో భారతీయ జనతాపార్టీపై విమర్శలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. బీజేపీకి ఓటేస్తే మురిగిపోతుందని హెచ్చరించారు.

'కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి అన్యాయం చేసింది. ఎన్నిసార్లు అడిగినా తెలంగాణకు కొత్తగా ఒక్క నవోదయ పాఠశాలను గానీ, ఒక్క మెడికల్ కాలేజీని గానీ కేటాయించలేదు. మనకు ఒక్క స్కూల్‌ను, కాలేజీని ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయవద్దు. రాష్ట్రంలో మోటార్లకు మీటర్లు పెట్టనని తెగేసి చెప్పినందుకు మోదీ సర్కారు ఏటా రూ.5 వేల కోట్ల నిధుల కోత పెట్టింది. ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల నిధులు నష్టపోయాం. అలాంటి బీజేపీకి మనం ఓటెందుకు వెయాలె. కౌశిక్ రెడ్డి వాళ్ల నాయిన.. ఈటల రాజేందర్ కూడా లేనినాడు తెలంగాణ ఉద్యమానికి గులాబీ జెండా మోసిన వ్యక్తి. ఇది మీ అందరికి గూడా తెలుసు. కౌశిక్‌రెడ్డి గెలిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతది' అని సీఎం చెప్పారు.

'కౌశిక్ రెడ్డి నాకు కొడుకు లాంటి వాడు. హైదరాబాద్‌లో నాతోపాటే ఉంటడు. ఇయ్యాల మామూలు ఎమ్మెల్సీగా లేడు. విప్‌గా కూడా ఉన్నడు. రేపు గెలిస్తే మీ అందరికీ బ్రహ్మాండంగా సేవ చేయగలుగుతడు. బ్రహ్మాండమైన పనులు జరుగుతయ్. కాబట్టి యువకుడు, ఉత్సాహవంతుడు అయిన కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే హుజూరాబాద్‌కు అన్ని రకాలుగా అండదండగ నేనుంటా. నియోజకవర్గంలో కొన్ని మండలాలు కావాలని కౌశిక్‌రెడ్డి నన్ను అడిగిండు. ఇంక కొన్ని పనుల గురించి చెప్పిండు. అవన్నీ గొంతెమ్మ కోరికలు ఏం గాదు. అన్నీ కాదగినయే. కాబట్టి కౌశిక్‌రెడ్డిని గెలిపించండి నేను పర్సనల్‌గా బాధ్యత తీసుకుని ఆ పనులన్నీ చేయిస్తా' అని సీఎం హామీ ఇచ్చారు.

పాలిచ్చే బర్రెను ఇడిసిపెట్టి దున్నపోతును తెచ్చుకుంటడా ఎవడన్నా..?

'మంచివైపు పోతే మంచి జరుగుతది. చెడువైపు పోతే చెడు జరుగుతది. కాబట్టి మీ అందరిని కోరేది ఒక్కటే. గతంలో ఒకసారి మీరు నన్ను బాధపెట్టిండ్రు. పర్వాలేదు. ఆ రోజున అట్ల జరిగిపోయింది. ఇప్పుడు మళ్లా అట్ల జరగడానికి వీల్లేదు. నల్లదేదో.. తెల్లదేదో మీకు తెలిసిపోయింది. పాలిచ్చే బర్రెను ఇడిసిపెట్టి దున్నపోతును తెచ్చుకుంటడా ఎవడన్నా..? మరె ఏం జేస్తరో మీరు ఆలోచన చేసి కౌశిక్‌రెడ్డిని గెలిపించండి. నేను అన్ని రకాలుగా అండదండగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. ఈసారి కౌశిక్‌రెడ్డి గెలుస్తడని రిపోర్టులు చెప్తున్నయ్. కాబట్టి మీరందరూ కౌశిక్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నా' అని సీఎం అన్నారు.

# ప్రతి ఒక్క ఓటరుకు సమాచార స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి: జిల్లా ఎన్నికల అధికారి



ఖమ్మం, నవంబర్ 17:(నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ అమలుచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.

శుక్రవారం కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధినగర్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, తల్లంపాడు, కూసుమంచి మండల కేంద్రంలో ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన, ఓటరు స్లిప్పులో పోలింగ్ బూత్ పేరు, క్రమసంఖ్య, పార్ట్ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్పు గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్పుతో పాటు, ఓటరు గైడ్, సి విజిల్ యాప్ పై రూపొందిన కరపత్రాన్ని ఇవ్వాలన్నారు. ఎవరి ఓటరు స్లిప్పు వారికే ఇవ్వాలని, రశీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు వేసే విధానం, నైతికతతో, స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ గురించి అవగాహన కల్పించి, యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చైతన్యం తేవాలన్నారు. సి విజిల్ యాప్ బ్యానర్లు గ్రామాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని ప్రజలతో, ఓటు ఉన్నది, ఎక్కడ ఉన్నది అడిగి తెలుసుకున్నారు. డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటుహక్కును న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ నెల 30న పోలింగ్ తేదీ నాడు జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఎస్డీసి ఎమ్. రాజేశ్వరి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, డిఇ వైకుంఠచారి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు తదితరులున్నారు.

# ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి

హైదరాబాద్, నవంబర్ 17:ప్రముఖ సినీ నటి విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇవాళ హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఆమె కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్చార్జి థాక్రే సహా కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పరిమితం చేయాలనే కాంగ్రెస్ లో చేరానని విజయశాంతి అన్నారు.

గతంలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి బీజేపీలోకి వెళ్లారు. కానీ కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా విజయశాంతి బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన ప్రధాని మోదీ కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొనలేదు. బుధవారం ఈమె బీజేపీకి రాజీనామా చేశారు. ఇవాళ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కాపు కులాల ఐక్యవేదిక మద్దతు



హైదరాబాద్, నవంబర్ 17:నగరంలోని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కాపు కులాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని కాపు సంఘం భవనంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాపు కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కాపు కులస్థుల సమావేశానికి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ (అట ఐఅఖీ) నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల నంక్షేమానికి కృషి చేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. కాపులకు హైటెక్‌సిటీ వద్ద ఏడు ఎకరాల స్థలాన్ని, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించారని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రూ.40కోట్ల నిధులు కేటాయించడంతో పాటు వంద పడకల వైద్యశాల, డిగ్రీ, జూనియర్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని వివరించారు.

బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమం, ఎన్నికల మెనిఫెస్టోకు ఆకర్షితులై కాలనీ సంక్షేమ సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, వజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్‌రావు, ప్రసాద్‌లు మాట్లాడారు. కాపు కులాల ఐక్యవేదిక నాయకులు దేవరకొండ శ్రీనివాస్, నాగు, ఏవీఆర్.దత్తు, శంకర్‌బాబు, నాగన్న, మధుసూదన్, లక్ష్మినారాయణలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలికను కిడ్నాప్ నలుగురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడి

లక్నోనవంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నలుగురు వ్యక్తులు ఒక బాలికను కిడ్నాప్ చేశారు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. 12 ఏళ్ల బాలికను నలుగురు వ్యక్తులు ఇంటి నుంచి కిడ్నాప్ చేశారు. కిలోమీటరు దూరంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఆ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలికను గుర్తించిన కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.కాగా, బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముగ్గురు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేసింది. పెళ్లి చేసుకోవాలని ఒక వ్యక్తి తన కుమార్తెను బలవంతం చేస్తున్నాడని ఆరోపించింది. బాధిత బాలిక స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. నలుగురు నిందితుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు నిందితుల కోసం వెతుకుతున్నట్లు వివరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



మహబూబాబాద్, నవంబర్ 17:(నేటినిజం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం లోని వడ్డేకొత్తపల్లి, భీమ్లా తండా, భద్రు తండాలకు చెందిన 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ నందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదో సంపాదించడానికి రాలేదు ,ప్రజలకు సేవ చేయడం కోసమే వచ్చానని అన్నారు . ఎవరు ఎన్ని చెప్పినా ఇక్కడే ఉంటాం మీ మధ్యలోనే ఉంటాను. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని వెల్లడించారు. ప్రతి కార్యకర్త ఈ పది రోజులు కష్టపడి సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్ రెడ్డి, ముద్దసాని సురేష్, బానోతు వెంకన్న, కమలాకర్, చంద్రశేఖర్, ముత్యాల పూర్ణచందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తోడేళ్లన్నీ ఏకమైనా ప్రజల అండతో మరోసారి విజయం సాధిస్తా-జగన్

అమరావతి, నవంబర్ 17:దొంగల ముఠా అంతా ఏకమై ప్రతి ఇంటికి బెంజ్ కారు ఇస్తామంటారు.కిలో బంగారం ఇస్తామంటారు.. అవి నమ్మి మోసపోవద్దు అని ప్రజలకు సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు.

ఏలూరు జిల్లా నూజివీడులో శుక్రవారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో అసైన్డు, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ? రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నట్లు తెలిపారు. 2003 నాటి అసైన్డ్ భూములకు హక్కు కల్పిస్తున్నామని? కొత్తగా డీకేటి పట్టాలను అందిస్తున్నట్లు వెల్లడించారు.

ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు తాను చేస్తుంటే పేదవాళ్లకు వెన్నుదన్నుగా ఉంటే పెత్తందార్లకు నచ్చడం లేదని అన్నారు.

పేదవర్గాల పట్ల బాధ్యతగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు. 4వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయింది సర్వే పూర్తి అయిన గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని స్పష్టం చేశారు. భూ తగాదాల సమస్యలను పరిష్కారం చూపిస్తూ రికార్డులు అప్‌డేట్. వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేపడుతున్నాం అని వెల్లడించారు.

తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు అసైన్డ్ భూములను అత్తగారి సొత్తులా భావించి స్వాధీనం చేసుకునేవారని జగన్ గుర్తు చేశారు. చుక్కల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చంద్రబాబు చేర్చారని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములపై దళిత రైతుల రుణాలు మాఫీ చేస్తూ, సర్వ హక్కులు కల్పించబోతున్నామని తెలిపారు. లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మూడు కేటగిరీలుగా పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.

ఇక రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడినే జరిగిందని?ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదని వెల్లడించారు. తొలిసారి వెన్నుపోటుతో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీ తో అధికారంలోకి వచ్చారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయన్న సీఎం జగన్ చంద్రబాబుకు మిగతా సామాజిక వర్గాలపై ఎలాంటి అభిప్రాయం ఉందో గుర్తు తెచ్చుకోవాలని ప్రజలకు సూచించారు. ఎస్సీల్లో ఎవరైరా పుట్టాలనుకుంటారా, బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు అన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన మేనిఫెస్టోలపై కమిట్‌మెంట్ లేని నాయకుడు చంద్రబాబు అంటూ సీఎం వైఎస్ జగన్ ఘాటుగా విమర్శలు చేశారు.

'సింహం సింగిల్‌గానే వస్తుంది. తోడేళ్లన్నీ ఏకమైనా ఏమీ చేయలేరు' అని జగన్ అన్నారు. రాబోయేది ఎన్నికల సంగ్రామం అని ..ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ తోడేళ్లంతా ఏకమవుతున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితి తనకు లేదు అని తెలిపారు. తనకు ప్రజా దీవెనలు ఉన్నంత వరకు ఎవరితోనూ పొత్తు పెట్టుకోనని తేల్చి చెప్పేశారు

# అవకాశ రాజకీయాలకు బిజెపి లో తావు లేదు- బిజెపి రాష్ట నాయకులు వేణుమాధవ్

సంగారెడ్డి, నవంబర్ 17: (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం చేస్తన్నా మోసలను ఎప్పటి కప్పుడు ప్రజల వద్దకు చేర్చిన పార్టీ బిజెపి పార్టీ అని బిజెపి రాష్ట నాయకులు ముషీరాబాద్ ఎన్నికల ఇంచార్జి వేణుమాధవ్ అన్నారు. గురువారం మీడియా తో మాట్లాడుతూ బిజెపిలో దేష్ పాండే లాంటి రాజకీయ నాయకుల అవసరం లేదని అన్నారు. కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు పూర్తిగా ఖండించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసినారనీ నేడు బిజెపి నీ మోసం చేసి బిఆర్ ఎస్ లో చేరారని అన్నారు. ఎన్నికల్లో ఓట్ల రాజకీయాలు బి అర్ ఎస్ పార్టీ చేస్తుందని అన్నారు. సంగారెడ్డి నియోజక వర్గంలో బిజెపి పార్టీ పై పెరుగుతున్న ఆదరణ చూసి బి అర్ ఎస్ పార్టీ మంత్రి హరీష్ రావ్ ఆడుతున్న నాటకం మని అభివర్ణించారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఅర్ తెలంగాణ లో రావడం కష్టమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటిలకు స్పష్టత లేదని అన్నారు. ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే పనిలో కాంగ్రెస్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారని తెలిపారు. అధికారం అడ్డం పెట్టు కొని ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. బి అర్ ఎస్ పార్టీ నాయకులు మాయ మాటలు ప్రజలు నమ్మటం 6లేదనీ అన్నారు. బిజెపి నరెంద్ర మోది పాలన దేశానికి ఆదర్శ మని అన్నారు. ఈ అవినీతి కుటుంబ పాలన అంతం ప్రజల పంతం కావల ని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో రాగానే అందరికీ ఉదో గ్యాలు పెన్షన్లు ఉంటాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కల్పించిన నిధులతోనే వైకుంఠ ధామలు గ్రామాల్లో సీసీ రోడ్స్ మోరిలు ఉచిత రేషన్ బియ్యం కల్పిస్తుందని అన్నారు. రాబోవు ప్రభుత్వం లో బి సి వర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్య మంత్రి కానున్నారని అన్నారు. మళ్ళీ ప్రజలకు అందుబాటులో ఉండని నాయకులకు అందు బాటులో ఉండి ప్రజలకు న్యాయం చేయాలేని కాంగ్రెస్ పార్టీ నాయకులను దూరం పెట్టాలని అన్నారు. మీ లో ఒక్కడిగా సేవలు చేస్తా ఈ సారి నన్ను ఆదరించాలని కోరారు. 9 ఎండ్ల అభివృద్ధి ఓ బూటకమని అన్నారు. సంగారెడ్డి అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజలను మోసం చేశారనీ అన్నారు. అధికారం లేకున్నా బి అర్ ఎస్ అభ్యర్థి చేసింది ఏమి లేదనీ అన్నారు. అభివృద్ధి సంక్షేమం పేరున ప్రజలని మోసం చేస్తున్నారని అన్నారు. సిటు పేరు ప్రకటించక ముందే బిఆర్ ఎస్ పార్టీ లో చేరుటకు రహస్య మిటింగ్ ఏర్పాటు చేశారని బిజెపి అధిష్టానం కు తెల్పుననీ తెలిపారు.

# జిల్లాలో 147 కేసులలో రూ.4,61,60,738/- సీజ్..

**-133 కేసులకు సంబంధించి రూ. 3,08,55,738 /- విడుదల .**

**-జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.**

సంగారెడ్డి, నవంబర్ 17 (నేటినిజం ప్రతినిధి) ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఇప్పటివరకు 147 కేసులలో రూ.4,61,60,738/- రూపాయలు సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో ఇప్పటివరకు50 వేల రూపాయలు మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న 147 మంది వ్యక్తుల నుండి రూ.4,61,60,738/- లు సీజ్ చేయడం జరిగిందని, అందులో ఇప్పటివరకు సరియైన ఆధారాలు సమర్పించిన 133 మందికి 3,08,55,738/-రూపాయల నగదు విడుదల చేసినట్లు తెలిపారు.

మిగిలిన 14 కేసులలో సీజ్ చేసిన రూ. 1,53,05,000/- లకు సంబంధించి మూడు కేసులలో 1,37,26,000/- ఆదాయ పన్ను శాఖకు రెఫెర్ చేసినట్టు తెలిపారు.



